




మన

# భానుపురి

ఇది సూర్యాపేట వార్తల ఉషాకిరణం






సోమవారం 14 సెప్టెంబర్ 2026 ఎడిటర్ :- బచ్చు పురుషోత్తం పేజీలు :- 2


## వినియోగదారులకు రుచికరమైన ఆహార పదార్థాలు అందించాలి

భానుపురి /సూర్యాపేట రూరల్



వినియోగదారులకు రుచికరమైన అల్పాహారాన్ని అందించి వారి మన్ననలను పొందాలని 14 వ వార్డు కౌన్సిలర్ గాలి సాయి కుమార్,2వ వార్డు కౌన్సిలర్ తన్వీర్ హుస్సేన్, మాజీ కౌన్సిలర్ మునగంటి వంశీ అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కుడ కుడ రోడ్డు ఇండియన్ పెట్రోల్ బంక్ ఎదురుగా గుగులోతు సైదా కవిత ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ సాయి లక్ష్మి టిఫిన్ సెంటర్ ను ఆదివారం వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రుచికి సుచికి అనుగుణంగా వినియోగదారులకు నాణ్యమైన ఈ విభిన్న రకాల అల్పాహారాలను అందించి వ్యాపారం అభివృద్ధి లో రాణించాలని ఆకాంక్షించారు. సూర్యాపేట పట్టణ, పరిసర ప్రాంతాల ప్రజలు ఆదరించాలని తెలిపారు. కార్యక్ర మంలో దుర్గాప్రసాద్, గోపి, సంతోషి, సాయి ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

## యువత స్వయం ఉపాధి పై రాణించాలి

భానుపురి /సూర్యాపేట రూరల్

వినియోగదారుల మన్ననలు పొందేలా నాణ్యమైన సేవలందించాలని ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తం రెడ్డి అన్నారు. జాతీయ రహదారిపై ఎంజీ నగర్ తండా సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఏ ఎన్ ఆర్ ఫిల్టర్ కేఫ్‌ను జిల్లా కాంగ్రెస్ నాయకులు మొరిశెట్టి లక్షాది తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కేఫ్ నిర్వాహకులు దేవరకొండ సాయి కృష్ణ, రెమిడాల జగదీష్ లకు శుభాకాంక్షలు తెలిపారు. వినియోగదారులకు నాణ్యమైన మెరుగైన సేవలు అందిస్తూ వారి మన్ననలు పొందాలని ఆకాంక్షి ంచారు. ప్రభుత్వ ఉద్యోగుల కొరకు యువత ఎదురు చూడకుండా స్వయం ఉపాధి పొందేలా స్వశక్తితో ఎదగాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, మున్సిపల్ కౌన్సిలర్లు కొండపల్లి దిలీప్ రెడ్డి, చిలుముల సునీల్ రెడ్డి, ఆత్మకూర్(ఎస్) మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముస్కు రామచంద్రా రెడ్డి, జిల్లా యువజన



కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఎలిమినేటి అభినయ్, శ్రీ దండు మైసమ్మ దేవస్థానం మాజీ చైర్మన్ తంగేళ్ల కరుణాకర్ రెడ్డి, జిల్లా సేవాదల్ అధ్యక్షుడు ఆలేటి మాణిక్యం, సూర్యాపేట హాస్పిటల్ సుజిత్ రెడ్డి, గాయం వారి గూడెం సర్పంచ్ రాము నాయక్, ఉప సర్పంచ్ శ్రీను, సీనియర్ నాయకులు కలకోట్ల సంజీవ, వరప్రసాద్, బాబు, రమేష్, అనిల్, సతీష్, జిల్లా కాంగ్రెస్ నాయకులు గడ్డం వెంకన్న, జమండ్ల సత్యనా రాయణ రెడ్డి, మొగదాల లక్ష్మణ్ గౌడ్, నాగు నాయక్, మద్దెబోయిన శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## బీసీల హక్కుల సాధనకు కృష్ణయ్య పోరాటమే స్ఫూర్తి

భానుపురి /సూర్యాపేట టౌన్

బీసీల హక్కుల సాధన కోసం ఆర్. కృష్ణయ్య చేస్తున్న పోరాటం స్ఫూర్తిదాయకమని బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు పోలోజు మహేష్ చారి అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య పుట్టినరోజు సందర్భంగా రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీల హక్కులు, పేద విద్యార్థుల సంక్షేమం కోసం ఆర్. కృష్ణయ్య నాలుగు దశాబ్దాలుగా నిరంతరం పోరాడుతున్నారని తెలిపారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం కోసం ఆయన చేసిన పోరాటం ఫలితంగా అప్పటి ముఖ్యమంత్రి దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి ఈ పథకాన్ని ప్రవేశపెట్టారని పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా ఎంతోమంది పేద విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి డాక్టర్లు, ఇంజినీర్లుగా ఎదిగారని అన్నారు. బీసీ గురుకులాలు, హాస్టళ్ల ఏర్పాటు, ఉద్యోగాలు, నిరుద్యోగుల సమస్యల పరిష్కారం కోసం కృష్ణయ్య చేసిన పోరాటం అభినందనీయమన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన చేస్తున్న కృషి భవిష్యత్ తరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని అన్నారు. ఆర్. కృష్ణయ్య ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించి, బీసీల హక్కుల కోసం మరింతకాలం పోరాడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం రాష్ట్ర నాయకుడు మొదల విజయ్ యాదవ్, బీసీ విద్యార్థి సంఘం జిల్లా నాయకులు ఉమేష్, రేవంత్, సాయి తదితరులు పాల్గొన్నారు.



## భక్తిశ్రద్ధలతో, ఐక్యతతో పూజలు నిర్వహించుకోవాలి

భానుపురి/సూర్యాపేట టౌన్



విఘ్నాలకు అధిపతి అయిన వినాయకుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని మాజీ మంత్రివర్యులు, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి ప్రజలందరికి వినాయకచవితి శుభాకాంక్షలు తెలిపారు. ఐక్యతతో పాటు భక్తిశ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో నవరాత్రి వేడుకలను జరుపుకోవాలని కోరారు. ఇకనుండైనా విఘ్నాలన్నీ తొలగి తెలంగాణ సమాజం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. ఏక దంతుడి దీవెనలతో ప్రజలంతా శాంతి సౌభ్రాతృత్వాలు వెల్లి విరిసేలా గణపతి నవరాత్రోత్సవాలు జరుపు కోవాలని అయన విజ్ఞప్తి చేశారు. వాడవాడలా తొమ్మిది రోజుల పాటు వేడుకలు నిర్వహించుకునేందుకు ఏర్పాటు చేసిన మండపాలవద్ద తగుజాగ్రత్తలు పాటిస్తూ భక్తిశ్రద్ధలతో వేడుకలు నిర్వహించుకోవాలని సూచించారు.

## గ్రామాలలో నీటి సమస్యలు రాకుండా ఏర్పాట్లు



భానుపురి /సూర్యాపేట టౌన్

ప్రజల ప్రాథమిక అవసరాల పరిష్కారమే తమ ప్రధాన లక్ష్యమని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని 2వ వార్డు కోమటికు ంటలో మంచినీటి సమస్య పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన కొత్త బోరు మోటార్‌ను ఆయన ప్రారంభించారు. ఇప్పటికే మూడు బోర్లు ఉన్నప్పటికీ తక్కువ నీరు రావడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కొత్త బోరును 60 వేల లీటర్ల వాటర్ ట్యాంకుకు అనుసంధానం చేసి నిత్యం తాగునీరు అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు. మరో 700 మీటర్ల పైప్‌లైన్ ఏర్పాటు చేసి మరింత మందికి నీరు అందించేందుకు కృషి చేస్తామని చెప్పారు. మంచినీరు, డ్రైనేజీ, సీసీ రోడ్లు, స్ట్రీట్‌లైట్లు వంటి మౌలిక వసతుల అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా పనిచేస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ తన్వీర్ హుస్సేన్, ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ తన్వీర్ హుస్సేన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు మొరిశెట్టి లక్షాధి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, మున్సిపల్ కౌన్సిలర్లు కొండపల్లి దిలీప్ రెడ్డి, చిలుముల సునీల్ రెడ్డి, బానోత్ సైదులు, ఆత్మకూర్(ఎస్) మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముస్కు రామచంద్రా రెడ్డి, జిల్లా యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఎలిమినేటి అభినయ్, శ్రీ దండు మైసమ్మ దేవస్థానం మాజీ చైర్మన్ తంగేళ్ల కరుణాకర్ రెడ్డి, జిల్లా సేవదల్ అధ్యక్షుడు ఆలేటి మాణిక్యం, జిల్లా కాంగ్రెస్ నాయకులు గడ్డం వెంకన్న, జమండ్ల సత్యనారాయణ రెడ్డి, మొగదాల లక్ష్మణ్ గౌడ్, నాగు నాయక్, భరత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ యువజన విభాగం ఆధ్వర్యంలో బంకమట్టి విగ్రహాల పంపిణీ






భానుపురి /సూర్యాపేట కల్చరల్

వినాయక చవితి పురస్కరించుకొని రాష్ట్ర ఆర్యవైశ్య యువజన విభాగం ఉపాధ్యక్షులు సోమ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లా ఆర్యవైశ్య మహాసభ కోశాధికారి చల్లా లక్ష్మీకాంత్ సహకారంతో పట్టణ అధ్యక్షులు బెలిదే శ్రీనివాస్ తో కలిసి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బంక మట్టి విగ్రహాలను పూజించాలన్నారు. మట్టిలోని మహిమాన్వితం ఉందని ప్రజలందరూ ఈ వినాయక నవ రాత్రి ఉత్సవాలు ఆనందోత్సవాలతో జరుపుకో వాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ నాయకులు తప్పీ గాంధీ, దేవరశెట్టి సత్యనా రాయణ, చల్లా సత్యనారాయణ, సోమ వెంకటే శ్వర్లు, మిట్టపల్లి రమేష్, బచ్చు పురుషోత్తం, సోమ రవికు మార్, కంది బండ సూరయ్య, పోలా లక్ష్మీనారా యణ, వీరవెల్లి ఉమా, సోమ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## బుల్లెట్ ట్రైన్ సాధించుకుంటాం

భానుపురి/సూర్యాపేట టౌన్

బుల్లెట్ ట్రైన్ సాధించేందుకు ఎన్ని కష్టాలు వచ్చినా తెగించి పోరాడి సాధించుకుంటామని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు. బుల్లెట్ ట్రైన్ సాధన రిలే నిరాహార దీక్షలు 31వ రోజు అఖిలభారత రైతు కూలి సంఘం ఆధ్వర్యంలో ఆదివారం దీక్షలో పాల్గొనగా నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింప చేసిన సందర్భంగా వారు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన బుల్లెట్ ట్రైన్ జాతీయ రహదారి 65 మీదుగా వెళ్లేందుకు ప్రతిపాదనలు ఉన్నప్పటికీ రియల్ ఎస్టేట్ దందా కొరకు బుల్లెట్ ట్రైన్ అలైన్మెంట్ మార్చే ప్రయత్నం చేస్తున్న కుట్రలను తిప్పికొడతామన్నారు. బుల్లెట్ ట్రైన్ సాధనలు సూర్యాపేట పట్టణమే కాకుండా జిల్లా ప్రజలు ఐకమత్యంగా ఉద్యమంలో భాగస్వాములు అవుతున్నారని ఆయన అన్నారు. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమాన్ని తలపించే విధంగా బుల్లెట్ ట్రైన్ ఉద్యమం కొనసాగుతుందని ఆయన అన్నారు. ఈ దీక్షలు అఖిలభారత రైతుకురు సంఘం నాయకులు మండాది డేవిడ్ కుమార్, అలుగువెల్లి వెంకట్ రెడ్డి,కునుకుంట్ల



సైదులు, మధుసూదన్ రెడ్డి, దాసరి శ్రీనివాస్, కొండేటి సంజీవరెడ్డి, వీర నాయక్, సోమారపు పిచ్చయ్య, బయ్య వెంకన్న మహేశ్, లు దీక్షలో పాల్గొన్నారు.

# సూర్యాపేట మున్సిపాలిటీ ఆధ్వర్యంలో మట్టి విగ్రహాల పంపిణీ

భానుపురి /సూర్యాపేట టౌన్

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ముందస్తు చర్యలు తీసుకుంటేనే భావితరాలకు ఆరోగ్యకరమైన భవిష్యత్‌ను అందించగలమని మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత అన్నారు. వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మట్టి వినాయక విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆమె భక్తులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నివేదిత మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మట్టి విగ్రహాలను ప్రతిష్ఠించి పండుగను జరుపుకోవాలని సూచించారు. పీఓపీ విగ్రహాలు, వాటికి ఉపయోగించే రసాయన రంగుల కారణంగా నీరు కలుషితం కావడంతో పాటు ప్రజల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందన్నారు. ఈ నేపథ్యంలో పర్యావరణహిత మట్టి విగ్రహాలను వినియోగించడం ద్వారా పర్యావరణాన్ని కాపాడాలని కోరారు. మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ప్రతి వార్డుకు రెండు చొప్పున ఐదు అడుగుల మట్టి విగ్రహాలతో పాటు కాలుష్య నియంత్రణ మండలి అందించిన చిన్న మట్టి విగ్రహాలను కలిపి మొత్తం 1,000 మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేసినట్లు తెలిపారు. అదేవిధంగా వినాయక మండపాల వద్ద పర్యావరణ పరిరక్షణతో పాటు పారిశుద్ధ్య నిర్వహణకు మండపాల నిర్వాహకులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని నివేదిత లక్షాది సూచించారు.



మండపాల పరిసరాల్లో చెత్తను రోడ్లపై వేయకుండా నిర్దేశిత ప్రదేశాల్లోనే వేయాలని, చెత్తను తరలించేందుకు వచ్చే మున్సిపల్ ట్రాక్టర్ సిబ్బంది కి అందజే యాలని అదేవిధంగా వారితో సమన్వయం చేసుకోవాలని మండపాల కమిటీ సభ్యులకు సూచించారు. పండుగను భక్తిశ్రద్ధలతో పాటు పరిశుభ్రమైన వాతావ రణంలో నిర్వహించాలని కోరారు. ఈ సందర్భంగా ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డీఈ ప్రణయ్ రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు, కౌన్సిలర్ వెలుగు వెంకన్న, కౌన్సిలర్లు జ్యోతి, శ్రీవిద్య, పోలగాని మాధవి, రాపర్తి భవాని, గుణగంటి హేమ, నాగుల వాసు,కొణతం రాజేష్, బత్తుల మంగమ్మ , పిట్టల భవాని,గండూరి రమేష్, పిడమర్తి కీర్తి, ఇందుశ్రీ,, ఎలుగురి ఇందిరా, మున్సిపల్ సిబ్బంది ఎం.డి. గౌసుద్దిన్, ఎస్.ఎస్.ఆర్. ప్రసాద్, యాదగిరి, అజిము ద్దిన్, కృష్ణ, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయకుల పంపిణీ



భానుపురి /వనపర్తి

వాసవి క్లబ్ వనపర్తి గోల్డ్ ఆధ్వర్యంలో మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. వాసవి క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ పూరి సురేష్ శెట్టి చేతుల మీదుగా మట్టి వినాయక విగ్రహాలను భక్తులకు పంపిణీ చేశారు. పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరూ మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి పూజించాలని నిర్వాహకులు సూచించారు. మట్టి విగ్రహాలను వినియోగించడం ద్వారా నీటి కాలుష్యాన్ని నివారించడంతో పాటు పర్యావరణాన్ని కాపాడవచ్చని తెలిపారు. వినాయక చవితి పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో, పర్యావరణరహితంగా జరుపుకోవాలని కోరారు. కార్యక్రమంలో వాసవి క్లబ్ వనపర్తి గోల్డ్ ప్రెసిడెంట్ ఆకుతోట రాఘవేందర్, సెక్రటరీ దాచా హరీష్, ట్రెజరర్ చిగులపల్లి కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మంలో ఈనెల 28,29,30 జరుగు బహిరంగ సభకు ప్రజలు తరలి రండి

భానుపురి/సూర్యాపేట టౌన్



సెప్టెంబర్ 28, 29 , 30 తేదీలలో ఖమ్మంలో జరుగు అఖిల భారత రైతు కూలి సంఘం ఏఐకేఎంఎస్ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని సూర్యాపేట పోస్టల్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ రాష్ట్ర నాయకులు డేవిడ్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భారత రైతాంగం పై కార్పొరేట్ అనుకూల, భూస్వాములు అనుకూల దాడులు పరంపరమును కొనసాగిస్తున్నాయి. అధికారంలో ఉన్న పాలకవర్గ పార్టీలు వాగ్దానాలు ప్రచారానికి పరిమితమయ్యాయి. ఈ నిరంతర దాడులను బహిర్గతం చేయడం, ప్రజల్లోకి తీసుకెళ్లడం, వాటికి వ్యతిరేకంగా పోరాటం మన కర్తవమని భారత వ్యవసాయ రంగాన్ని కాపాడుకోవాలని , మూడు వ్యవసాయక చట్టాలు రైతులను పెద్ద ఎత్తున వారి జీవనోపాధి నుంచి వేరు చేసి, వారి జీవనాధారాన్ని లాక్కోవాలని లక్ష్యంతో చేయబడ్డాయి. దోచుకునే వారి నుంచి భారతదేశాన్ని విముక్తి చేయాలి, పాసిస్టు నిర్బంధానికి వ్యతిరేకంగా పోరాడాలని . లైంగిక అసమానత, మతమారమైన దాడులు కులం, లైంగిక దురాగాతలకు వ్యతిరేకంగా పోరాడాలని, గ్రామీణ సంక్షేమపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా పోరాడాలని. వ్యవసాయ భూమి, ఇళ్ల స్థలాల భూమి, వేతనాలు, ఉపాధి కోసం పోరాడాలని. పిలుపునిచ్చారు అందులో భాగంగానే పోరాటాలను సమీక్షించుకొని భవిష్యత్తు పోరాటాల కోసం ఖమ్మంలో జాతీయ మహాసభలు జరుపుకుంటున్నాం ఆ మహాసభలకు ప్రజలు రైతులు కార్మికులు విద్యార్థులు మేధావులు పెద్ద ఎత్తున కదిలి రావాలని పిలుపునిచ్చారు.

## సీతారాం ఏచూరి స్ఫూర్తితో రాజ్యాంగం, ప్రజాస్వామ్య పరిరక్షణకై ఉద్యమించాలి

భానుపురి/సూర్యాపేట టౌన్

సీతారాం ఏచూరి స్ఫూర్తితో రాజ్యాంగం, ప్రజాస్వామ్య పరిరక్షణకై ప్రజలు ఐక్యంగా ఉద్యమించాలని న్యూస్‌క్లిక్ ఎడిటర్ ప్రబిర్ పూర్కాయస్థ పిలుపునిచ్చారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎస్. చెన్నారెడ్డి ఆడిటోరియం ( ఎస్.వి. కళాశాల ఆడిటోరియం )లో సీపీఐ(ఎం) పూర్వ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ రాజ్యసభ సభ్యులు సీతారాం ఏచూరి ద్వితీయ వర్ధంతి సందర్భంగా "భారత ప్రజాస్వామ్యం--సవాళ్లు" అనే అంశంపై నిర్వహించిన సెమినార్ కు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రజాస్వామ్యం కేవలం ఎన్నికల ప్రక్రియకు మాత్రమే పరిమితం కాదని, ప్రజల హక్కులు, స్వేచ్ఛ, సమానత్వం, సామాజిక న్యాయం, లౌకికవాదం వంటి రాజ్యాంగ విలువలను పరిరక్షించడమే ప్రజాస్వామ్యానికి అసలైన అర్థమని ప్రబీర్ పురకాయస్థ పేర్కొన్నారు. రాజ్యాంగం ప్రజలకు కల్పించిన ప్రాథమిక హక్కులను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని అన్నారు. సీతారాం ఏచూరి విద్యార్థి ఉద్యమం నుంచి జాతీయ రాజకీయాల వరకు ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం నిరంతరం పోరాడారని గుర్తుచేశారు. ఎమర్జెన్సీ కాలంలో ప్రజాస్వామ్య హక్కుల కోసం పోరాడిన ఏచూరి, అనంతరం పార్లమెంటరీ రాజకీయాల్లోనూ ప్రజా సమస్యలు, రాజ్యాంగ విలువలు, లౌకికవాదం, సామాజిక న్యాయం కోసం బలమైన గొంతుకగా నిలిచారని తెలిపారు. భిన్నాభిప్రాయాలను గౌరవించడం, ప్రభుత్వ విధానాలను ప్రశ్నించడం,



ప్రజల హక్కుల కోసం నిలబడటం వంటి ప్రజా స్వామ్య విలువలను ఏచూరి తన రాజకీయ జీవితంలో ఆచరించారని అన్నారు. ప్రభుత్వ విధానాలను ప్రశ్నించడం, ప్రజా సమస్యలపై మాట్లాడటం, భిన్నాభిప్రాయాలను వ్యక్తం చేయడం ప్రజలకు రాజ్యాంగం కల్పించిన హక్కులని పేర్కొన్నారు. భావప్రకటనా స్వేచ్ఛను, పత్రికా స్వేచ్ఛను పరిరక్షించేందుకు ప్రజా స్వామ్యవాదులు ఐక్యంగా నిలవాలని పిలుపునిచ్చారు. ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో స్వతంత్ర మీడియా కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో యువత ప్రజాస్వామ్యం, రాజ్యాంగం, లౌకికవాదం, సామాజిక న్యాయం వంటి అంశాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. దేశ చరిత్రను, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం జరిగిన పోరాటాలను అధ్యయనం చేసి ప్రజా సమస్యలపై చైతన్యవంతమైన పాత్ర పోషించాలని కోరారు. సీతారాం ఏచూరి ఆశయాలను, ప్రజాస్వామ్య విలువలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని ప్రబీర్ పురకాయస్థ అన్నారు. రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, లౌకికవాదం, సామాజిక న్యాయం పరిరక్షణ కోసం కార్మికులు, రైతులు, విద్యార్థులు, యువత, మేధావులు, జర్నలిస్టులు, ప్రజా సంఘాలు, ప్రజాస్వామ్యవాదులు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

# ఈ నెల 19న మెగా జాబ్ మేళా

భానుపురి/హైదరాబాద్

ఈ నెల 19న కోదాడలోని సి సి రెడ్డి పాఠశాలలో భారీ మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు మంత్రి తెలిపారు. ఈ మేళా ద్వారా జిల్లాలోని నిరుద్యోగ యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగావకాశాలు కల్పించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు మంత్రి వెల్లడించారు. ఆదివారం ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులతో వెబెక్స్ ద్వారా సమీక్షా సమావేశంలో మాట్లాడారు. పదో తరగతి పాస్ అయిన వారి నుంచి ఇంటర్, డిగ్రీ, ఐటీఐ, పాలిటెక్నిక్ మరియు ఇతర ఉన్నత చదువులు పూర్తి చేసిన ప్రతి ఒక్కరూ ఈ జాబ్ మేళాకు అర్హులే అని స్పష్టం చేశారు. దాదాపు 250కి పైగా ప్రముఖ కంపెనీలు పాల్గొంటున్నాయని kodadmegajobmela.com వెబ్‌సైట్‌లోకి వెళ్లి నేరుగా తమ వివరాలను నమోదు చేసుకోవచ్చని లేదా క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి కూడా దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. నమోదు పూర్తయిన తర్వాత ప్రతి అభ్యర్థికి ప్రత్యేక క్యూఆర్ కోడ్‌తో కూడిన అక్నాలెడ్జ్‌మెంట్ వస్తుందని, ఒక్కో అభ్యర్థి గరిష్ఠంగా 5 కంపెనీల ఇంటర్వ్యూలకు ఎంపిక చేసుకునే అవకాశం ఉందని వివరించారు. జాబ్ మేళా రోజున అభ్యర్థులు తమతో పాటు జనరేట్ అయిన అక్నాలెడ్జ్‌మెంట్ ప్రింటౌట్‌తో సహా 5 సెట్ల బయోడేటా ప్రతిని తప్పనిసరిగా తీసుకురావాలని, 19వ తేదీ ఉదయం 8:00 గంటల నుంచే ఎంపిక ప్రక్రియ ప్రారంభమవుతుందని, గ్రామ స్థాయిలో ప్రచారం కోసం టామ్ టామ్ వేయించాలని, సామాజిక మాధ్యమాలు, వాట్సాప్ గ్రూపుల ద్వారా విస్తృత అవగాహన కల్పించాలని మండల స్థాయి అధికారులను ఆదేశించారు. సూర్యాపేట, ఉమ్మడి నల్గొండ పరిధిలోని జూనియర్, డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాళ్లు, యాజమాన్యాలతో మాట్లాడి విద్యార్థులు అధిక సంఖ్యలో నమోదు చేసుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, కోదాడ శాసన సభ్యులు ఉత్తమ్ పద్మావతి రెడ్డి ఎస్పీ నరసింహ, జిల్లా అధికారులు ఆర్డీవోలు మున్సిపల్ కమిషనర్లు తాసిల్దారులు, కంపెనీ సంబంధించిన కంపెనీ సీఈఓ, ఎండి లు తదితరులు పాల్గొన్నారు



## గ్రీన్ క్లబ్ ట్రస్ట్, శ్రీ వాసవి సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత బంక మట్టి విగ్రహాల పంపిణీ

భానుపురి /సూర్యాపేట కల్చరల్




వినాయక చవితి పురస్కరించుకొని సూర్యాపేట గ్రీన్ క్లబ్ ట్రస్ట్, శ్రీ వాసవి సేవాసమితి ఆధ్వర్యంలో ఏం ఏం ఫౌండేషన్ నిర్వాహకులు ముప్పారపు నాగేశ్వరరావు సహకారంతో సోమవారం 14 న సూర్యాపేట జిల్లా కేంద్రంలోని అలంకార చౌరస్తా వద్ద పర్యావరణం పరిరక్షణలో భాగంగా బంకమట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్నట్లు గ్రీన్ క్లబ్ ట్రస్ట్ అధ్యక్షులు ముప్పారపు నరేందర్, శ్రీ వాసవి సేవాసమితి సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బచ్చు పురుషోత్తం ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పర్యావరణ పరిరక్షణ గా గత కొన్ని సంవత్సరాలుగా బంక మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్నట్లు వారు తెలిపారు. భవిష్యత్తు తరాలకు స్వచ్ఛమైన నీరు కాలుష్యం అందించాలంటే తప్పనిసరిగా బంకమట్టి విగ్రహాలను పూజించాలని తెలిపారు. ఉదయం 6 గంటలకు విగ్రహాల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేట్ టీచర్ల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

భానుపురి/సూర్యాపేట టౌన్

తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేట్ టీచర్ల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని తెలంగాణ ప్రైవేట్ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలోని పద్మశాలి భవన్ లో జిల్లా అధ్యక్షుడు పిల్లలమర్రి కళింగం ఆధ్వర్యంలో జరిగిన గురుపూజోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకొని నిర్వహించిన ప్రైవేట్ టీచర్స్ సన్మాన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలో పనిచేసే టీచర్ల కనీసవేతనాన్ని 25000పైగా ఉండేలా అన్ని ప్రైవేట్ యాజమాన్యలకు ఆదేశాలు జారిచేయాలనీ ప్రభుత్వాన్ని ఆయన కోరారు. ప్రతి ప్రైవేట్ టీచర్ కు ఈఎస్ఐ, పీఎఫ్ యాజమాన్యాలు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. అంతేకాకుండా ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు 12నెలలు జీతాలు చెల్లించేలా జీవో జారీ చేయాలన్నారు. ప్రైవేట్ ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు విధులలో ఉండగా ఆకస్మాతుగా మరణిస్తే




10లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని అన్నారు. అలాగే ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 5న ప్రభుత్వ ఉపాధ్యాయులతో పాటు ప్రైవేట్ ఉపాధ్యాయులను సైతం సన్మానించాలన్నారు. అనంతరం జరిగిన సన్మాన కార్యక్రమంలో పలు పాఠశాలల కు చెందిన ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులను సన్మానించారు.

# సూర్యాపేటకు రైల్వే లైన్ సాధించాలి

భానుపురి/సూర్యాపేట టౌన్

సూర్యాపేటకు రైల్వే లైన్ మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ రైల్వే సాధన సమితి ఆధ్వర్యంలో ఆదివారం మున్సిపల్ కార్యాలయం వద్ద పోస్ట్‌కార్డులపై సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. సూర్యాపేట ప్రాంతానికి రైల్వే సౌకర్యం కల్పించాలంటూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి పోస్ట్‌కార్డుల ద్వారా విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సామాజిక కార్యకర్త, పీపుల్ ఫౌండేషన్ చైర్మన్ యాతాకుల సునీల్ పాల్గొని పోస్ట్‌కార్డుపై సంతకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్యాపేట అన్ని రంగాల్లో వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో రైల్వే లైన్ అవసరం ఎంతో ఉందన్నారు. రైల్వే సౌకర్యం అందుబాటులోకి వస్తే ప్రజల రవాణా ఇబ్బందులు తగ్గడంతో పాటు వ్యాపార, విద్య, వైద్య, పారిశ్రామిక రంగాల అభివృద్ధికి మరింత ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు. సూర్యాపేట ప్రజల చిరకాల ఆకాంక్షను కేంద్ర ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుని తక్షణమే



రైల్వేలైన్ మంజూరు చేయాలని కోరారు. ప్రజల నుంచి సేకరించిన సంతకాలతో కూడిన పోస్ట్‌కార్డులను ప్రధానమంత్రికి పంపనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో రైల్వే సాధన సమితి కన్వీనర్ దేగల జనార్ధన్, జేఏసీ చైర్మన్ చింతలపాటి చిన్న శ్రీరాములు, ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర నాయకులు యాతాకుల రాజన్న మాదిగ, రైల్వే సాధన సమితి నాయకులు నల్లపాటి అప్పారావు, రాచూరి ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.